www.prajasakti.com
ప్రజాశక్తి
ఆదివారం 26 మార్చి 2023
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు



మూడో విడత 'ఆసరా' నిధులు జమ

నెల్లూరు : మహిళలకు అండగా వైసిపి ప్రభుత్వం నిలుస్తోందని మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం వైఎస్ఆర్ ఆసరా మూడో విడత రాష్ట్ర వ్యాప్తంగా 7.98 లక్షల మహిళా సంఘాలలోని 78.94 లక్షల అక్క చెల్లెమ్మలకు లబ్ది చేకూరేలా రూ. 6,419.89 కోట్లు మహిళా సంఘాల పొదుపు ఖాతాల్లో జమచేసే కార్యక్రమాన్ని సిఎం వై. ఎస్. జగన్ మోహన్ రెడ్డి ఏలూరు జిల్లా, దెందులూరు నుంచి బటన్ నొక్కి జమ చేశారు. నగరంలోని వెంకటేశ్వర కస్తూరిబా కళాక్షేత్రంలో ఏర్పాటు చేసిన వైఎస్ఆర్ ఆసరా మూడో విడత లబ్ది పంపిణీ కార్యక్రమాన్ని మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి, జెడ్పి చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ ఎంఎల్సి చంద్రశేఖర్ రెడ్డిలతో కలిసి ప్రారంభించారు. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ద్వారా 2,67,736 మంది స్వయం సహాయక సంఘాల సభ్యులకు రూ. 237.96 కోట్ల చెక్కును, మెప్మా ద్వారా 60,533 స్వయం సహాయక సభ్యులకు రూ. 52.41కోట్ల చెక్కును లబ్ది దారులకు అందజేశారు. జెసి రోణంకి కూర్మనాథ్, టౌడిలి కార్పొరేషన్ చైర్మన్ కప్ప కిశోర్, కార్పొరేటర్ గౌరి ఉన్నారు.

చెక్కు అందజేస్తున్న మంత్రి కాకాణి

ఉదయ 'గిరి' ప్రదక్షణలు..!

మేకపాటి సస్పెండ్‌తో రాజకీయ వేడి -నలుగురు నేతలు క్యూలైన్

ఉదయగిరి నియోజకవర్గం ఇప్పుడు రాష్ట్రంలో తీవ్ర చర్చనీయాంశమైంది. నిన్నటి వరకు నెల్లూరు రూరల్, వెంకటగిరి నియోజకవర్గాల రాజకీయం వేడిగా సాగింది. ఇప్పుడు ఒక్కసారిగా ఎవరూ ఊహించని పరిస్థితులు నెలకొన్నాయి. నివురుగప్పిన నిప్పులా ఉన్న అసంతృప్తి ఒక్కసారి బయటకు వచ్చింది. ఎంఎల్ఎ మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి వైసిపిపై తిరుగుబావుటా ఎగురవేశారు. సీనియర్ నేతగా ఉన్న ఆయనకు టికెట్ ఇవ్వనని బహిరంగంగా ముఖ్యమంత్రి చెప్పడంతో ఆయన అగ్రహానికి కారణమైంది. ఎంఎల్సి ఎన్నికల్లో పార్టీ వ్యతిరేకంగా పనిచేశారని ఆయనను పార్టీ నుంచి సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. ఇప్పుడు వైసిపి నేతలు ఇక్కడ సీటు కోసం క్యూ కడుతున్నారు. నలుగురు నేతలు నువ్వా..నేనా అన్నట్లు అధినేత దృష్టిలో పడడానికి చూస్తున్నారు.

చేజర్ల సుబ్బారెడ్డి

మెట్టుకూరు చిరంజీవిరెడ్డి

మెట్టుకూరు ధనుంజయరెడ్డి

వంటేరు వేణుగోపాల్‌రెడ్డి

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

ఉదయగిరి నియోజకవర్గంపై అందరి దృష్టి పడింది. మేకపాటి కుటుంబానికి గట్టి నియోజకవర్గంగా పేరున్న ఇక్కడ ఇప్పుడు రాజకీయ అనిశ్చితి నెలకొంది. ఎక్కువ సార్లు మేకపాటి కుటుంబమే ఇక్కడ నుంచి ప్రాతినిధ్యం వహించింది. 2024 ఎన్నికల్లో మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి రెండో భార్య శాంతమ్మ ఇక్కడ నుంచి పోటీ చేస్తారని ప్రచారం జరిగింది. ఇటీవల మేకపాటిపై వచ్చిన ఆరోపణలు, రెండో భార్య వివాదం, అవినీతి ఆరోపణలతో ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి ఆయనకు టికెట్ నిరాకరించినట్లు తెలుస్తోంది. ఇదే విషయం మూడు నెలల క్రితం స్వయంగా సిఎం జగన్ చంద్రశేఖర్‌రెడ్డికి చెప్పినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో అసంతృప్తిలో ఉన్న ఆయన ఇటీవల జరిగిన ఎంఎల్సి ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్ చేశారనే ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో రెండు రోజుల క్రితం వైసిపి అధిష్టానం ఆయనను పార్టీ నుంచి సస్పెండ్ చేసింది. ఇప్పటికే ఆయనకు టికెట్ ఇవ్వకూడని నిర్ణయానికి వచ్చిన ముఖ్యమంత్రి, తాజాగా పార్టీ నుంచే సస్పెండ్ చేయడంతో ఇప్పుడు ఇక్కడ నుంచి ఎవరు అభ్యర్థి అనే విషయంపై అధిష్టానం మల్లగుల్లాలు పడుతున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో నలుగురు నేతలు నువ్వా , నేనా అన్నట్లు తమ ప్రయత్నాలు చేసుకుంటున్నారు. ప్రస్తుతం పోలీసు హౌసింగ్ సొసైటీ రాష్ట్ర చైర్మన్ మెట్టుకూరు చిరంజీవి రెడ్డి ఇక్కడ నుంచి పోటీ చేయాలనే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. పార్టీ ప్రచారం కోసం చైతన్య రథం కూడా సిద్ధం చేసుకున్నట్లు సమాచారం.. గతంలో కాంగ్రెస్‌పార్టీలోనూ కీలకంగా వ్యవహరించారు. మండలాధ్యక్షుడు, జెడ్పిటిసి, బ్లాక్ కాంగ్రెస్ నేతగా, రాష్ట్ర యువజన కాంగ్రెస్ నేతగా అనేక పదవులు చేశారు. సౌమ్యుడుగా పేరున్న చిరంజీవి రెడ్డి ఉదయగిరి నియోజకవర్గం కలిగిరికి చెందిన వ్యక్తి. నియోజకవర్గంలోనూ పార్టీలో యువకుడిగా, మంచి పరిచియాలు ఉన్న వ్యక్తి పేరుంది. ముఖ్యమంత్రి జగన్‌కు రాయల్‌గా ఉంటారనే ప్రచారం ఉంది. ఆత్మకూరు మండలం, అనంతసాగరం ప్రాంతానికి చెందిన చేజర్ల సుబ్బారెడ్డి ఎప్పటి నుంచో ఉదయగిరి నియోజకవర్గంపై కన్నేశారు. గతంలో మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డికి వ్యతిరేకంగా వైసిపి అధిష్టానికి ఫిర్యాదు చేశారు. ఇప్పుడు కూడా ఆయనపై సై అంటే సై అంటున్నారు. బెంగళూరులో వ్యాపారాల్లో స్థిరపడ్డారు. మాజీ డిసిసిబి ఛైర్మన్ మెట్టుకూరు ధనుంజయరెడ్డి ఉదయగిరి నియోజకవర్గంపై చూపు పెట్టారు. కాంగ్రెస్ పార్టీలో ఉండి, ఆనం అనుచరుడుగా ఉన్న ఆయన వారితో వెళ్లకుండా తనదైన శైలీలో రాజకీ యాలు నడుపు తున్నారు. స్థానికుడు కాకపోయినా తనకు టికెట్ ఇవ్వాలని కోరుత ఎన్నట్లు తెలుస్తోంది. కావలి మాజీ ఎంఎల్ఎ వంటేరు వేణుగోపాల్‌రెడ్డి ఉదయగిరిపై దృష్టిపెట్టినట్లు తెలుస్తోంది. తెలుగుదేశం పార్టీలో ఉండి, ఎంఎల్ఎ, ఎంపిగా పోటీ చేశారు. జలదంకి ప్రాంతానికి చెందిన ఆయన ఇటీవల ఆదాల ప్రభాకర్‌రెడ్డితో కలిసి తిరుగు తున్నారు. ఇదే సమయంలో తనకు ఉదయగిరి సీటు ఇవ్వాలని కోరినట్లు తెలుస్తోంది. ముఖ్యమంత్రి చూద్దాం, చేద్దాం అన్నారని ప్రచారం చేసుకుం టున్నారు. సీనియర్ అయినప్పటికీ ఇతర పార్టీ నుంచి వలస వచ్చిన నేతలకు ఇస్తారా?, స్థానికులకు ప్రాధాన్యత ఇస్తారా ? యువకులకు అవకాశం కల్పిస్తారా ? అనే అనేక అంశాలు ఇక్కడ ప్రజలను వేధిస్తున్నాయి. ముఖ్యమంత్రి నిర్ణయం కోసం ఎదురు చూస్తున్నారు. ప్రస్తుతం ఉదయగిరి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌ని నియమించే పనిలో అధిష్టానం ఉంది. ఎవరికి అవకాశం కల్పిస్తారో చూడాలి.

50 మంది అసంతృప్తిలో ఉన్నారు..!

వైసిపిలో గౌరవం, మర్యాద లేదు - ఎంఎల్ఎ మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి

ప్రస్తుతం వైసిపిలో సుమారు 50 మంది ఎంఎల్ఎలు అసంతృప్తితో ఉన్నారని, ఎప్పుడైనా బయటకు వచ్చే అవకాశాలున్నాయని వైసిపి బహిష్కరించబడిన ఉదయగిరి ఎంఎల్ఎ మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. ఎంఎల్సి ఎన్నికలు ముగిసిన తరువాత ఆయన బెంగుళూరుకు వెళ్లారు. అక్కడే తన కుటుంబంతో ఉన్నారు. తాజాగా క్రాస్ ఓటింగ్ చేశారనే ఆరోపణతో వైసిపి అధిష్టానం ఆయనను పార్టీ నుంచి సస్పెండ్ చేసింది. ఈ నేపథ్యంలో బెంగళూరులో ఆయన తనను కలిసి మీడియాతో మాట్లాడారు. వైసిపికి తమ మేకపాటి కుటుంబం ఎంతో నమ్మిందని, 18 మంది ఎంఎల్ఎలు రాజీనామా చేసి, పోటీ చేసి గెలిచిన వారిలో తాను ఒకడినన్నారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డితో ఎంతో సఖ్యతతో ఉన్నానని, జగన్ మోహన్‌రెడ్డి వచ్చిన తరువాత ఆపార్టీలో పెద్దలంటే గౌరవం , మర్యాద కూడా లేదన్నారు. నమస్కారం పెడితే కనీసం ప్రతి నమస్కారం పెట్టరని, పార్టీలో చాలా మంది అసంతృప్తిలో ఉన్నారన్నారు. ఎప్పుడైనా ఆపార్టీని వీడే పరిస్థితులున్నాయన్నారు. తనను పార్టీ నుంచి సస్పెండ్ చేసినందుకు సంతోషంగా ఉందని, ఇకపై స్వేచ్ఛగా ఉండవచ్చునన్నారు. ఉదయగిరి ప్రాంతంలో ప్రజలతో మంచి సంబంధాలున్నాయని, అలాంటప్పుడు తనను కాదని వచ్చే ఎన్నికల్లో తనకు ఎంఎల్ఎ టికెట్ ఇవ్వనని జగన్‌మోహన్‌రెడ్డి అందరి ముందు చెప్పారన్నారు. ఎంఎల్సి ఇస్తానని హామీ ఇచ్చారని, అప్పుడే తనకు వద్దు అన్నానన్నారు. విజయవాడలో ఉండే కొందరు వ్యక్తులు ఇలా రాష్ట్రంలో అన్ని నియోజకవర్గాల్లో జోక్యం చేసుకొని ఇబ్బందులు పెడుతున్నారని విమర్శించారు. అనేక మంది తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని, త్వరలో బయటకు వస్తారన్నారు. మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డికి వ్యతిరేకంగా వింజమూరు, ఉదయగిరి తదితర ప్రాంతాల్లో వైసిపి నాయకులు ఆయన దిష్టిబొమ్మలు దగ్ధం చేశారు.

వైసిపికి రాజకీయ భవిష్యత్తు లేదు..

ప్రజల్లో మార్పు వచ్చింది ..ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

మాట్లాడుతున్న కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి

2024 ఎన్నికల్లో వైసిపికి ప్రజలు రాజకీయ భవిష్యత్తు లేకుండా చేస్తారని నెల్లూరు రూరల్ ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి అన్నారు. రెండు రోజుల క్రితం వైసిపి నుంచి బహిష్కరణకు గురైన ఆయన శనివారం తనను కలిసి మీడియాతో మాట్లాడారు. తనకు ఎలాంటి షోకాజ్ నోటీసులు ఇవ్వకుండా డిస్మిస్ చేశారని, రానున్న ఎన్నికల్లో వైసిపిని రాష్ట్ర ప్రజలు శాశ్వతంగా రాజకీయాల్లో లేకుండా చేస్తారన్నారు. రాష్ట్రంలో రాజకీయ సునామీ వస్తుందని చెప్పారు. అధికారం చేతిలో ఉందని ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న వైసిపిని శాశ్వతంగా రాజకీయాల్లో లేకుండా చేస్తారన్నారు. అధికార పక్షంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేశానన్నారు. ముస్లిం, క్రిస్టియన్, హిందూవులకు అవసరమైన ప్రార్థన మందిరాలను, ప్రజలకు అవసరమైన ఇబ్బందులను తన సమస్యలుగా భావించానన్నానని తెలిపారు. సిఎంగా సంతకాలు పెట్టినా ఒక్క ఫైల్ కదలడం లేదన్నారు. అందుకే తాను నిరసన గళం విప్పానని, ఇప్పుడు పార్టీ నుంచి సస్పెండ్ చేశారన్నారు. త్వరలో తన రాజకీయ భవిష్యత్తు గురించి ప్రకటన చేస్తానన్నారు. రాష్ట్రంలో అనేక మంది ఎంఎల్ఎలు వైసిపిపై తీవ్ర వ్యతిరేకతతో ఉన్నారని తెలిపారు.

ఎన్ఎంఎంఎస్ పరీక్షల్లో
జిల్లాకు రాష్ట్ర స్థాయి గుర్తింపు

ప్రజాశక్తి-నెల్లూరు : కెఎన్ఆర్ నగర పాలక ఉన్నత పాఠశాల విద్యార్థిని ఎస్.చరణి నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ పరీక్షల్లో అత్యంత ప్రతిభను కనపరిచి రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానం సాధించిందని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.విజయప్రకాష్ తెలియజేశారు. స్థానిక భక్తవత్సలనగర్ ప్రాంతంలోని కెఎన్ఆర్ నగర పాలక ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని ఎన్ఎంఎంఎస్ పరీక్షల్లో 155/180 మార్కులు సాధించడంతో పాఠశాల అధ్యాపకులు, విద్యా ర్థులు పెద్దఎత్తున బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన ఈ పరీక్షల్లో రాష్ట్ర స్థాయిలో అత్యధిక మార్కులు సాధించి జిల్లాకు గుర్తింపు తీసుకొచ్చిన విద్యార్థిని ఎస్.చరిణిని జిల్లా విద్యాశాఖ అధికారిణి ఆర్ఎస్ గంగా భవాని, అడిషనల్ ప్రాజెక్టు కో ఆర్డినేటర్ సిహెచ్ ఉషారాణిలు అభినందించారు.జిల్లాలోని ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులందరూ ఈ పాఠశాల అధ్యాపకులను, ప్రధానోపాధ్యాయుడిని ఆదర్శంగా తీసుకొని తమ పాఠశాలల విద్యార్థులను తీర్చి దిద్దాలని పిలుపు నిచ్చారు. ఎన్ఎంఎంఎస్ పరీక్షల్లో ఎక్కువ మార్కులు సాధించే విధంగా శిక్షణిచ్చి ప్రోత్సహించిన ప్రధానోపాధ్యాయుడు ఎం.విజయప్రకాష్‌ను, అధ్యాపక బృందానికి విద్యార్థిని తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలియజేశారు.

హోంగార్డుల సమస్యపై అసెంబ్లీలో ప్రస్తావన

ప్రజాశక్తి -కందుకూరు : సొంత కుటుంబాలకు సొంత గ్రామాలకు దూరంగా ఇబ్బంది కరంగా జీవిస్తున్న హోంగార్డులను రాష్ట్రానికి తీసుకొచ్చే విషయంపై ప్రభుత్వం మీనమేషాలు లెక్కించడం సరికాదని, వెంటనే వారిని రాష్ట్రానికి తీసుకొచ్చేందుకు చర్యలు తీసుకోవాలని ఎంఎల్ఎ మానుగుంట మహీధర్ రెడ్డి శుక్రవారం అసెంబ్లీలో కోరారు. దాదాపు 500 మంది హోంగార్డులు ఉమ్మడి రాష్ట్రం ఉన్న సమయంలో తెలంగాణలో పనిచేస్తూ ఉన్నారన్నారు. రాష్ట్ర విభజన అనంతరం వారిని సొంత రాష్ట్రానికి వెళ్లడానికి తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఆ నిర్ణయం మేరకు 500 మంది హోంగార్డులు ఆంధ్ర రాష్ట్రానికి తిరిగి రావడానికి సంబంధించిన అంశం ఆర్థిక శాఖ వద్ద పెండింగ్‌లో ఉందన్నారు. హోమ్ మినిస్టర్ దీనిని పరిశీలించి వారి సమస్య పరిష్కరించాలని మహీధర్ రెడ్డి కోరారు. కందుకూరు నియోజకవర్గం కందుకూరు మున్సిపాలిటీలోని వెంకటాద్రి గ్రామ భూ సమస్యపై కూడా ఆయన అసెంబ్లీలో చర్చించారు.

మహీధర్‌రెడ్డికి ధన్యవాదాలు

ఎంఎల్ఎ మానుగుంట మహీధర్ రెడ్డికి హోంగార్డుల తరుపున కందుకూరు సబ్ డివిజన్ ప్లాటూన్ కమాండర్ ఆర్ఎం రాయుడు శనివారం ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా రాయుడు మాట్లాడుతూ హోంగార్డుల సమస్యపై ఎంఎల్ఎ అసెంబ్లీలో చర్చించడం సంతోషకరమన్నారు. త్వరలోనే ఈ సమస్యకు పరిష్కారం దొరుకుతుందని ఆశా భావాన్ని వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.

విరాళం అందజేత

ప్రజాశక్తి -కందుకూరు : అంకమ్మ తల్లి దేవస్థానం పునర్నిర్మానం కోసం ఎంఎల్ఎ మానుగుంట మహీథర్ రెడ్డి, , ఆలయ కమిటీ సభ్యుల పర్యవేక్షణలో ఆలయ నిర్మాణం జరుగుతోంది. శనివారం అమ్మవారి పాదాల కింద బీజాక్షరాలతో కూడిన బంగారు యంత్రం కోసం ఒంగోలు లాయర్ ఇడమ కంటి మల్లికార్జున రెడ్డి భార్య ఇందిరా అమ్మవారికి రూ.5,816లు కానుకగా ఇచ్చారు. మరొక దాత కందుకూరు వాస్తవ్యులు ఇంటూరి సుబ్బారావు భార్య అన్నపూర్ణమ్మ అమ్మవారిపై విశేష భక్తి కలిగి అమ్మవారి ప్రాదాల చెంత బంగారు యంత్రం కొరకు అంకమ్మ అమ్మవారి గుడిలో రూ.5,816లు సహ కరించారు. ఆలయ కమిటీ సభ్యులు యెనిమిరెడ్డి వెంకట రెడ్డి ఆలయ పూజారి పాల్గొన్నారు.

తల్లిదండ్రులకు సన్మానం

ప్రజాశక్తి -కందుకూరు

కోటారెడ్డి నగర్‌లో ఉన్న శ్రీ చైతన్య హైస్కూల్లో శుక్ర, శనివారాల్లో ఫ్యామిలి గ్లోరి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ తల్లితండ్రులను సత్కరించి వారి పై తమకున్న ప్రేమను చాటుకున్నారు. పలువురు తల్లితండ్రులు తమ బిడ్డల ఆప్యాయత కు భావోద్వేగానికి లోనై తమ బిడ్డలను గుండెలకు హత్తుకునేటు వంటి సన్నివేశాలు మానవీయ సంబంధాలు ప్రస్ఫుటింప చేసాయి. పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి సురేష్, అకడమిక్ డీన్ జి.బ్రహ్మయ్య ఫ్యామిలి గ్లోరి గురించి మాట్లాడారు. అనంతరం పలువురు తల్లితండ్రులు తమ అనుభవాలను పంచుకున్నారు. ఆర్ఐ అనిల్ కుమార్, కో-ఆర్డినేటర్ శ్రీనివాసులు, ఎట సురేష్ నాయిడు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

టిడిపి విజయానికి కృషి చేయాలి : సోమిరెడ్డి

ప్రజాశక్తి -పొదలకూరు :రానున్న ఎన్నికల్లో టిడిపి గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు, నాయకులు పని చేయాలని టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఆయన టిడిపి మండల బిసి సెల్ , మండల తెలుగు మహిళ, తెలుగు యువత నూతన నూతన కార్యవర్గాలను ఏకగ్రీంగా ఎంపిక చేశారు. మండల బిపి సెల్ అధ్యక్షులుగా వెంపులూరి రామకష్ణ, ఉపాధ్యక్షులుగా తల్లిక పెంచల ప్రసాద్, కాకులూరు పెంచలయ్య ,జనరల్ సెక్రటరీగా తోట శ్రీనివాసులు ఎంపికయ్యారు. మండల తెలుగు మహిళ అధ్యక్షురాలుగా టిడిపి సీనియర్ నాయకులు ఆదాల సుగుణమ్మ ,ఉపాధ్యక్షులుగా మద్దిరెళ్ళ సుబ్బమ్మ ,తాటిపోయిన రమణమ్మ ,జనరల్ సెక్రటరీలుగా ఐతా కవిత ,ఆర్గనైజింగ్ ఎంపికయ్యారు. మండల తెలుగు యువత అధ్యక్షులుగా వెన్నపూస రాజశేఖర్ రెడ్డి ,ఉపాధ్యక్షులుగా బ్రహ్మదేవి చంద్రశేఖర్, కొమ్మి చిరంజీవి, జనరల్ సెక్రెటరీగా గుదె రామకృష్ణ ఎంపికయ్యారు.

జిజిహెచ్‌లో మౌలిక వసతులు కల్పించాలి

సిపిఎం రూరల్ కమిటీ ఆధ్వర్యంలో ధర్నా

ప్రజాశక్తి-నెల్లూరు

ధర్నా చేస్తున్న సిపిఎం నాయకులు

నగరంలోని ప్రభుత్వ ప్రధాన వైద్యశాలలో మౌలిక వసతులు కల్పనకు చర్యలు తీసుకోవాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. శనివారం సిపిఎం రూరల్ కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ ప్రధాన వైద్యశాల ఎదుట ధర్నా జిజిహెచ్‌లో మౌలిక సదుపాయాలు కల్పించాలని నిరసన, ధర్నా చేపట్టారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడారు. ప్రతి నిత్యం జిల్లా నలుమూలల నుంచి వైద్య చికిత్సల నిమిత్తం ప్రజలు జిజిహెచ్‌కి వస్తుంటారన్నారు. ప్రధానంగా ప్రధాన వైద్యశాలలో కనీస మౌలిక వసతులు కనుమరుగు అయిన కారణంతో రోగులు, వారి సహాయకులు ఎదుర్కొం టున్న సమస్యలు వర్ణణాతీతమన్నారు. ప్రభుత్వ ప్రధాన వైద్యశాలలో మౌలిక వసతులు మెరుగు పరచాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ప్రధాన వైద్యశాలలో ఏర్పాటుచేసిన 8 లిఫ్టు కొన్ని నెలలుగా పనిచేయకపోవడంతో రోగులు ఇబ్బందులు పడు తున్నారన్నారు. జిల్లాలో ప్రతి నిత్యం రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుం టాయని, ఈ ప్రమా దాల్లో గాయపడిన వారికి వైద్య చికిత్సలు అందజేసేందుకు 108 వాహనాల్లో ప్రభుత్వ వైద్యశాలలకు తీసుకొస్తారన్నారు. గాయపడి ప్రాణా పాయ స్థితిలో ఉన్న వారిని ఆపరేషన్ థియటర్‌కు తరలించి శస్త్ర చికిత్సలు చేయాల్సి పరిస్థితి ఏర్పడితే ఆ సమయంలో వారికి లిఫ్ట్ సౌకర్యం లేకపోవడం వల్ల ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి వాటికి మరమ్మతులు చేయాలని డిమాండ్ చేశారు. సిపిఎం రూరల్ కార్యదర్శి బత్తల కష్ణయ్య మాట్లాడుతూ అన్ని రకాల మందులను జిజిహెచ్‌లో అందుబాటులోకి తిరిగి తీసుకురావాలని కోరారు. కోట్లాది రూపాయలు ప్రజాధనం ఖర్చు చేసి నిర్మించిన ప్రభుత్వ వైద్యకళాశాల, అనుబంధ వైద్యశాలలో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ తరహాలో వైద్యం అందించాలని డిమాండ్ చేసినారు. శానిటేషన్, సెక్యూరిటీ సిబ్బందికి బకాయి జీతాలను చెల్లించాలని కోరారు. ఈ సమస్యలను పరిష్కరించని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామన్నారు. ధర్నా అనంతరం సిపిఎం, ప్రజా సంఘాల నాయకులు ప్రభుత్వ వైద్యశాల సూపరింటెండెంట్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. సిపిఎం కార్యదర్శి వర్గ సభ్యులు కిన్నెర కుమార్, కొండ ప్రసాద్, సిపిఎం రూరల్ కమిటీ సభ్యులు సంపత్ కుమార్, వీర్ల శ్రీనివాసులు , ఎం.సుధాకర్ , సిపిఎం శాఖ కార్యదర్శి ఎస్.కె కాలేషా, ఎన్.రమణయ్య, నరసయ్య, వెంకీ, ఖలీల్, డివైఎఫ్ఐ రూరల్ కార్యదర్శి కండె కోటేశ్వరరావు, డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు డబ్బుగుంట శ్రీనివాసులు ఉన్నారు.

పోలీస్ సిబ్బందికి వైద్య పరీక్షలు

డిఎస్‌పి అభినందనలు

డిఎస్‌పి కండే శ్రీనివాసులు

ప్రజాశక్తి -కందుకూరు : స్థానిక కోటారెడ్డి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఛైర్మన్ డాక్టర్ శివకుమార్ రెడ్డికి, వారి కుమారుడు డాక్టర్ సాకేత్ రెడ్డికి డీఎస్పీ కండే శ్రీనివాసులు శనివారం ధన్యవాదాలు తెలిపారు. గత రెండు రోజుల నుంచి కందుకూరులోని పోలీస్ శాఖ సిబ్బందికి డాక్టర్ సాకేత్ రెడ్డి ఆధ్వర్యంలో ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పి కండే శ్రీనివాసులు మాట్లాడుతూ నిరంతరం తమ విధి నిర్వహణలో బిజీగా ఉండే పోలీసు తమ ఆరోగ్యం పట్ల కొంత అశ్రద్ధగా ఉంటున్నారన్నారు. ఎస్పి విజయరావు ఆదేశాల మేరకు డాక్టర్ శివకుమార్ రెడ్డి, డాక్టర్ సాకేత్ రెడ్డిని కలిసి విషయం తెలియజేసిన వెంటనే పోలీసు సిబ్బందికి ఉచితంగా బిపి, షుగర్, సిబిపి, సిఆర్పి, కొలెస్ట్రాల్, కిడ్నీ, లివర్, ఈసీజీ వంటి పరీక్షలు నిర్వహించారన్నారన్నారు. డాక్టర్ల సూచనలు సలహా మేరకు కొంతమంది పోలీసులకు కొలెస్ట్రాల్, షుగర్ వంటి ఎక్కువగా ఉన్నావని తెలిపారు. ఆ సిబ్బందికి తగిన జాగ్రత్తలు తీసుకోమని సూచనలు సలహాలు అందజేశారని తెలిపారు. సందర్భంగా డాక్టర్ శివ కుమార్ రెడ్డికి, డాక్టర్ సాకేత్ రెడ్డికి, ఆయన ధన్యవాదాలు తెలిపారు. డాక్టర్ సాకేత్ మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో ఆత్మకూరు సిఐ మరణించిన సందర్భంగా పోలీసు వారికి వైద్య పరీక్షలు చేయించమని ఎస్ఫి ఆదేశాల మేరకు, డీఎస్పీ కండే శ్రీనివాసులు సూచన మేరకు పోలీసు వారికి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించామని తెలిపారు.

పునరావాస కార్యక్రమాలు వేగవంతం

ప్రజాశక్తి-నెల్లూరు

మాట్లాడుతున్న మంత్రి కాకాణి

ముత్తుకూరు మండలం, నేలటూరు గ్రామానికి సంబంధించి పునరావాస కార్యక్రమాలను వేగంగా పూర్తి చేసేందుకు ప్రత్యేక దష్టి సారించాలని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శనివారం నగరంలోని జిల్లా పరిషత్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్, ఆర్డిఒ మలోలతో కలిసి నేలటూరు, ఎస్‌సి కాలనీ, నేలటూరు పాలెం గ్రామస్తులు, అధికారుల సమక్షంలో పునరావాస చర్యలపై మంత్రి సుదీర్ఘంగా చర్చించారు. మంత్రి మాట్లాడుతూ ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కి సంబంధించి అర్హులైన లబ్ధిదారులు ఇంకా ఎవరైనా ఉంటే వారి పేర్లను కూడా మార్చి 31 లోగా జాబితాలో నమోదు చేయాలన్నారు. ఏవైనా అభ్యంతరాలు ఉంటే పరిష్కరించి ఏప్రిల్ 31 లోగా తుది జాబితాను రూపొం దించాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటివరకు మొదలైన 309 ఇళ్ల నిర్మాణాలకు గాను 55 ఇళ్లు పూర్తయ్యాయని, మరో 53 ఇళ్లను జూన్ లోగా, మిగిలిన ఇళ్లను అక్టోబర్లోగా పూర్తి చేసేందుకు చర్యలు వేగవంతం చేయాలన్నారు. ముత్తుకూరు తహశీల్దార్ మనోహర్ బాబు పాల్గొన్నారు.

గృహ నిర్మాణాలు పూర్తి చేయాలి

ప్రజాశక్తి - గుడ్లూరు

మండలంలోని నిర్మాణంలో ఉన్న జగనన్న కాలనీలలో పక్కా గహాలు ఏప్రిల్ 15 నాటికి పూర్తి చేసి ఇళ్లల్లో చేరే విధంగా వేగంగా పనులు పూర్తి చేయాలని మండల స్పెషల్ ఆఫీసర్ సూర్యచంద్రరావు తెలిపారు. చేవూరులో 82 మోచర్ల 56 ఏలూరుపాడులో 32 తొలి విడత జగనన్న పక్కా గహాలు నిర్మాణంలో ఉన్నాయి. ఆ గహాలను స్పెషల్ ఆఫీసర్ తోటి ఎంపీడీవో శ్రీనివాసులు రెడ్డి తహసిల్దార్ సూర్యనారాయణ సింగ్ హౌసింగ్ డే సందర్భంగా శనివారం పక్క గహాలను తనిఖీ చేశారు.

గాలికుంటు వ్యాధి నివారణకు టీకా

ప్రజాశక్తి -కందుకూరు : మండలంలోని కోవూరులో గాలి కుంటువ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని కోవూరు సర్పంచ్ ఆవుల మాధవరావు శనివారం ప్రారంభించారు. ప్రభుత్వం ఉచితంగా మార్చి 25 నుండి ఏప్రిల్ 24వరకు కోవూరు పశు వైద్యశాల పరిధిలో ఉన్నా కోవూరు, పందలపాడు, జిల్లలమూడి, నారిశెట్టివారి పాలెం, కొండి కందుకూరు, పలుకూరు, విక్కీరాలపేట, బలిజపాలెం, కమ్మవారిపాలెం, జి. మేకపాడు గ్రామాలలో టీకాలు సంభందిత రైతు భరోసా కేంద్రాలలో వేయటం జరుగుతుందని పశు వైద్య ఆధికారి సుధాకర్ తెలిపారు. కావున రైతులు అందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. పశు వైద్య సహాయకులు, విజయ్ సాగర్, వేణు, లోకేష్, ప్రసాద్, సిబ్బంది శ్రీనివాసులు రైతులు పాల్గొన్నారు.

పన్నులు సకాలంలో చెల్లించండి

ప్రజాశక్తి -కందుకూరు :5వ సచివాలయ పరిధిలో ప్రజలకు ఆస్తి పన్ను వడ్డీ మాఫీపై అవగాహన కల్పిస్తూ పురపాలక సచివాలయ సిబ్బందితో శనివారం కమిషనర్ పర్యటన చేశారు. నేడు పన్ను వసూళ్ల కోసం మునిసిపల్ కార్యాలయం తెరిచే ఉంటుందని కమిషనర్ ఎస్ మనోహర్ కోరారు.

నారాయణ మూర్తికి సన్మానం

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

నవరత్నాల వైస్ చైర్మన్, రాష్ట్ర గ్రీవెన్ సెల్ అధ్యక్షుడు నారాయణ మూర్తితో వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి, గ్రీవెన్స్ సెల్ జిల్లా అధ్యక్షులు, తోటపల్లిగూడూరు మండలం కోవెరపాలెం సర్పంచ్ తలమంచి సురేంద్ర బాబు భేటీ అయ్యారు. శనివారం తాడేపల్లిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని 13 జిల్లాల గ్రీవెన్స్ సెల్ అద్యక్షుల సమావేశం జరిగింది. సురేంద్ర బాబు నారాయణ మూర్తితో పాటు అనుబంధ సంఘాల అధ్యక్షుడు, చంద్రగిరి శాసన సభ్యుడు, ప్రభుత్వ విప్ చెవిరెడ్డి భాస్కర రెడ్డితో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా సురేంద్ర బాబు నారాయణ మూర్తిని సన్మానించారు.


అట్టలు పంపిణీ చేస్తున్న దృశ్యం

అట్టలు పంపిణీ

ప్రజాశక్తి - గుడ్లూరు :మండలంలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1989-90 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన నాటి పూర్వ విద్యార్థులు ఎర్రన వెల్ఫేర్ సొసైటీ గా ఏర్పడి పరీక్షలు రాసే వారి అందరికీ రాత అట్టలు శనివారం పంపిణీ చేశారు. చేవూరు గుడ్లూరు మొగులూరు కేజీబీవీ చినలాటవరపి బసిరెడ్డి పాలెం గుడ్లూరులో ఉన్న అభ్యుదయ శ్రీచైతన్య పాఠశాలల్లో పదో తరగతి చదువుతున్న పూర్వ విద్యార్థులు అట్టలు పంపిణీ చేయడంపై ఉపాధ్యాయులు అభినందించారు వెల్ఫేర్ సొసైటీ సభ్యులు దామ సోమ నాయుడు పూసల నాగరాజు పి మాలకొండయ్య కలగారెడ్డి ఆంజనేయులు పాల్గొన్నారు.

చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి -కందుకూరు

కందుకూరు మున్సిపాలిటీ పరిధిలోని వెంకటాద్రి పాలెం గ్రామానికి చెందిన జిల్లెల్ల మూడి వరలక్ష్మమ్మకు రూ.20 వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును ఎంఎల్ఎ మానుగుంట మహీధర్ రెడ్డి శనివారం పంపిణీ చేశారు. స్థానిక వైసిపి కార్యాలయంలో ఈ కార్యక్రమం జరిగింది.

వాలంటీర్లతో అధికారుల సమీక్ష

ప్రజాశక్తి-అనంతసాగరం : గడప గడపకు మన ప్రభుత్వంకు సంబంధించి మండల కార్యాలయంలో 1, 2 సచివాలయం పరిధి వాలంటీర్లు, సచివాలయం సిబ్బందితో మండల అధికారులు శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతసాగరం సచివాలయం పరిధిలోని రెండు సచివాలయాలలో త్వరలో ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నందున ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వారం రోజులు లోపల అధికారులతో మాట్లాడి పరిష్కరించే చేయాలని మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు సంపూర్ణమ్మ గ్రామ వాలంటీర్లను కోరారు. గ్రామపంచాయతీ పరిధిలోని రెండు సచివాలయాలలోని రెవెన్యూ సమస్యలను తక్షణమే తన దృష్టికి తీసుకొని వస్తే వాటిని వెంటనే పరిష్కరించడానికి తగు చర్యలు తీసుకుంటామని డిప్యూటీ తహశీల్దార్ ప్రదీప్ అన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న వ్యక్తిగత సమస్యలతో పాటు తాగునీటి సమస్యలను వెంటనే పరిష్కరించాలని, గ్రామీణ నీటి సరఫరా అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సుదర్శన్ బాబు అన్నారు. పింఛన్‌కు సంబంధించి ఏదైనా సమస్యలు ఉంటే అవి వెంటనే అగ్రికల్చర్ అసిస్టెంట్ దృష్టికి తీసుకొని వచ్చి పరిష్కరించగలిగితే వారికి నిధులు జమవుతాయని వ్యవసాయ శాఖ అధికారి శ్రీధర్ రెడ్డి అన్నారు. అన్ని రకాల సమస్యలతో పాటు కేంద్ర ప్రభుత్వ ఆయుష్మాన్ భారత్ ఎన్‌రోల్‌మెంట్, ఎన్‌డిఐ సర్వేను మూడు రోజుల లోపు పూర్తి చేయాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి సూచించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శోభారాణి, వాలంటీర్లు పాల్గొన్నారు.

పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : సర్పంచ్‌లందరూ పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఎంపిడిఒ సి.శ్రీనివాసులు తెలియజేశారు. శనివారం ఆయన మండలంలోని కరటంపాడు చెత్త సంపద కేంద్రంలో 3వ రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కలువాయి, సంగం, మండలాలకు చెందిన సర్పంచ్‌లను ఉద్దేశించి మాట్లాడుతూ సర్పంచ్ తమతమ గ్రామాల్లో పారిశుధ్యానికి అధిక ప్రాధాన్యతను ఇచ్చి గ్రామ పరిశుభ్రతను కాపాడుకోవాలని దీనికోసం అక్కడక్కడ చెత్త కేంద్రాల పనితీరును మెరుగుపరుచుకోవాలని ప్రస్తుతం ఈ శిక్షణలో అందరూ తర్ఫీదు పొంది గ్రామాలు చెత్త రహిత కేంద్రాలుగా రూపొందించాలని కోరారు. కార్యక్రమంలో పంచాయతీ సర్పంచ్ పూనుగుంట రేవతి, ఆత్మకూరు, కలువాయి మండల విస్తరణ అధికారులు ఉషారాణి, నారాయణ, జిల్లా రిసోర్స్ పర్సన్ ప్రసాద్ రెడ్డి, కార్యదర్శులు అంకయ్య, ప్రసాద్, కలువాయి, సంగం, మండలాలకు చెందిన పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్, అగ్రికల్చర్, వెటర్నరీ సహాయకులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

ప్రజాశక్తి - ఆత్మకూరు అర్బన్ : గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి అధికారులు, పంచాయతీ, సచివాలయం సిబ్బంది కృషి చేయాలని ఆత్మకూరు మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు కేతా వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. శనివారం ఆత్మకూరు మండలంలోని రామస్వామి పల్లి, సచివాలయం వద్ద జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం రివ్యూ సమావేశంలో ఆయన ప్రసంగించారు. నియోజకవర్గంలో మొత్తం 259 సమస్యలు నమోదు కాగా ఇప్పటివరకు పరిష్కరించారని 144 సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయని వీటిని త్వరితగతిన పరిష్కరిస్తామని ఎంపిడిఒ సి.శ్రీనివాసులు, సర్పంచ్ ఎస్.రమణమ్మ, తహశీల్దార్ లక్ష్మీనరసింహులు, అగ్రికల్చర్ అధికారి కిషోర్, పంచాయతీ కార్యదర్శి కార్తిక్, విఆర్ఒ వి.రమణయ్య, తదితర సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

భోజన ప్యాకెట్లు వితరణ

ప్రజాశక్తి-కావలి : స్థానిక వెంగళరావు నగర్లో నివాసముంటున్న కొండూరు వెంకట శ్రీనివాస రావు, వారి సతీమణి కొండూరు.ప్రభావతి ప్రథమ వర్ధంతి సందర్భంగా శనివారం సంయుక్త సేవా సంస్థ ద్వారా 108 మంది పేదలకు నూతన వస్త్రాలు అందజేసి భోజనం ప్యాకెట్లు వితరణ చేశారు. కార్యక్రమంలో దాత కొండూరు.వెంకట శ్రీనివాస రావు, వారికుమారులు కొండూరు.ధీరజ్, దినేష్, సంయుక్త సేవ సంస్థ అధ్యక్షుడు సురేంద్ర, మాజీ కౌన్సిలర్లు కనపర్తి రాజశేఖర్, గంధం ప్రసన్నాంజనేయులు, మద్దాలి.అజిత్ బాబు,షేక్ అబ్దుల్ రహీమ్, కె వి రమణయ్య, దాత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

బోయలను ఎస్‌టి జాబితాలో చేర్చాలి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : రాష్ట్రంలోని అన్ని జిల్లాలో ఉన్న వాల్మీకి బోయలను ఎస్‌టి జాబితాలో చేర్చాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు నల్లబోతుల వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఉన్న బోయలు అనేక ఆర్థిక సామాజిక ఇబ్బందులు గురవుతున్నారని తెలిపారు. ఏడు దశాబ్దాలుగా పోరాటం చేస్తున్నామని ఎన్నికలకు ముందు నాయకులు తమ కులానికి ఎస్‌టి హామీ ఇస్తూ గెలిచిన అనంతరం తమను పట్టించుకోవడం లేదన్నారు. ప్రస్తుత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలోని రాయలసీమ ప్రాంతంలోని బోయలను మాత్రమే ఎస్టీ కులంలో చేర్చనున్నామని చెప్పడం సరికాదన్నారు. కడప, కర్నూలు, అనంతపురం, చిత్తూరు జిల్లాలకు ప్రత్యేక జోన్ అంటూ అసెంబ్లీలో తీర్మానించడం అన్యాయమన్నారు. కొందరు వ్యక్తులు ప్రభుత్వాన్ని పక్కదోవ పట్టిస్తూ బోయలకు అన్యాయం చేస్తున్నారని. ఒక ప్రాంతంలోని వారికే న్యాయం చేయకుండా రాష్ట్రంలో ఉన్న వాల్మీకి బోయలందరినీ ఎస్‌టి జాబితాలో చేర్చి న్యాయం చేయాలని కోరారు.

ఎంఎల్‌ఎ మేకపాటి తొలగింపు సంతోషకరం

ప్రజాశక్తి-ఉదయగిరి : రాష్ట్ర సార్వత్రిక ఎన్నికల ముందు ఎంఎల్‌ఎ మేకపాటి చంద్రశేఖర్ రెడ్డిని అధిష్టానం గుర్తించి సస్పెండ్ చేయడం సంతోషదాయకమని మాజీ ఎంపిపి చేజర్ల సుబ్బారెడ్డి పేర్కొన్నారు. శనివారం స్థానిక బస్టాండ్ సెంటర్లో ఎంఎల్‌ఎ మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి, మండల కన్వీనర్ అక్కి భాస్కర్ రెడ్డి దిష్టి బొమ్మను దగ్ధం చేసి భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా ఆయన దుర్మార్గ రాజకీయాలను అధిష్టానం దృష్టికి తీసుకువెళ్లినా నేడు ఎంఎల్‌సి శాసన సభ కోటా ఎంఎల్‌సి ఎన్నికలు జరగడంతో టిడిపికి మద్దతుగా ఓటు వేసిన దొంగను పట్టి నియోజకవర్గానికి అధిష్టానం మంచి చేసిందన్నారు. రెండు సంవత్సరాల నుండి రక్తం పీల్చి డబ్బు పనులు చేశారని దుయ్యబట్టారు. ఆయన నాలుగుసార్లు శాసనసభ్యుడిగా ఎన్నికయ్యారని గొప్పగా చెప్పడం విడ్డూరంగా ఉందని తెలిపారు. రెండుసార్లు ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి గెలిపిస్తే మరో రెండు సార్లు వైఎస్ జగన్మోహన్ రెడ్డి గెలిపించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం జెడ్‌పిటిసి మోదీ రామాంజనేయులు మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా ఎంఎల్‌ఎ మేకపాటిపై అధిష్టాన వర్గానికి ఫిర్యాదు చేస్తున్నామని తన స్వలాభం కోసం పనిచేశారు తప్ప ఏ రోజు పార్టీ కార్యకర్తల కోసం పార్టీ కోసం పనిచేయలేదని అలాంటి వ్యక్తికి అధిష్టానం సస్పెండ్ చేసి తగిన బుద్ధి చెప్పి నియోజకవర్గ కార్యకర్తలకు మంచి సమర్థ నాయకుని కార్యకర్తలకు అండగా నిలిచే వ్యక్తిని కల్పించాలని అధిష్టానం తీసుకున్న ప్రతి నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఎంపిటిసి సుభాన్, మాజీ మండల ఉపాధ్యక్షుడు బాలిబోయిన శ్రీనివాసులు, ఉప్పుటూరి హరి, వివిధ నాయకులు కల్లూరి రాజా రెడ్డి, మాజీ సర్పంచ్ సోమిరెడ్డి, షావుకార్ రియాజ్, నేలటూరు అబ్రహం, దస్తగిరి అహ్మద్, నియోజకవర్గ నాయకులు యువకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

30న మెగా రక్తదాన శిబిరం

ప్రజాశక్తి-కోవూరు : కోవూరులోని శాంతినగర్‌లోని పడుగుపాడు సహకార సొసైటీ రైతుల సేవకు పూర్తి సొసైటీ అంకితమై ఉందని చైర్మన్ రామిరెడ్డి మల్లికార్జున రెడ్డి తెలిపారు. స్థానిక సొసైటీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు తమ సొసైటీ ద్వారా స్వల్పకాలిక రుణాలు 174 మందికి10.50 కోట్లు మేర రుణాలు అందించామన్నారు. అదేవిధంగా ఎస్ ఎ టి పథకం కింద.346 మందికి రూ.3.20 కోట్లు గృహ రుణాలు కింద నలుగురికి 25 లక్షలు మేర రుణాలు అందించామన్నారు.అదేవిధంగా సొసైటీ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన బ్యాంకు ద్వారా 175 మందికి 3.5 కోట్ల మేర బంగారంపై రుణాలు అందించామన్నారు. తమ సొసైటీ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన బ్యాంకులో లాకర్ సదుపాయం ఉందన్నారు. కార్యక్రమంలో సొసైటీ సీఈఓ గోవర్ధన్ రెడ్డి, సొసైటీ సభ్యులు ఎ.ప్రసాద్, జి.జనార్దన్ పాల్గొన్నారు.

శ్రీవెంకటేశ్వరలో ఉద్యోగాల నియామకం

ప్రజాశక్తి-కొడవలూరు : శ్రీ వెంకటేశ్వర కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్, కొడవలూరు నార్త్ రాజుపాలెంలో ఉద్యోగ నియామక కార్యక్రమం నిర్వహించారు. వైస్ కన్సల్టెంట్ నెల్లూరు వారు ఫైనల్ ఇయర్ బిటెక్ సి ఎస్ సి, ఈసీఈ విద్యార్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. గ్లోబల్ డైరెక్టర్ ఆఫ్ హ్యూమన్ రిసోర్స్ అధికారి కొమ్మన హెచ్ఆర్ మేనేజర్ రితీష్ వాసుదేవ్ ఆధ్వర్యంలో మొదటి రౌండ్ పరీక్షలు గ్రూప్ డిస్కషన్,ఫేస్ టు ఫేస్ ఇంటర్వ్యూలను నిర్వహించి అర్హత సాధించిన విద్యార్థులకు నియామక పత్రాలను కాలేజ్ మేనేజ్మెంట్ చైర్మన్ పెనుబల్లి బాబు నాయుడు డైరెక్టర్ ఆఫ్ అడ్మినిస్ట్రేషన్ పి.కృష్ణ చైతన్య ప్రిన్సిపల్ డాక్టర్ పి కుమార్ బాబు ఆధ్వర్యంలో అందజేశారు.

వన్యప్రాణుల సంరక్షణపై అవగాహన

ప్రజాశక్తి-మర్రిపాడు

జిల్లా ఫారెస్ట్ అధికారి చంద్రశేఖర్, ఆత్మకూరు ఫారెస్ట్ రేంజ్ అధికారి రామ కొండారెడ్డి ఆదేశానుసారం చుంచులూరు ఎస్‌సి కాలనీలో వన్యప్రాణులు, ఎర్ర చందనం సంరక్షణపై ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని డిప్యూటీ రేంజ్ అధికారి, మర్రిపాడు సెక్షన్, కెఎన్‌పల్లి ఇన్‌ఛార్జి రవీంద్రబాబు నిర్వహించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ వేసవి కాలంలో అడవులలో ఎక్కువగా మంటలు చెలరేగు తుంటాయని వాటిని నివారించి అడవుల అభివృద్ధికి తోడ్పడాలని ఆయన కోరారు. అడవులలో నిప్పు పడడం వల్ల జంతువులు నశించిపోతున్నాయని వాటి జీవ వైవిధ్యం కూడా కష్టమవుతుందని వాటిని కాపాడు కోవాలంటే అడవుల్లో నిప్పు పడకుండా చూడాలన్నారు. అడవుల అభివృద్ధికి, జీవన వైవిధ్యానికి నీటికోసం అడవులలో

మాట్లాడుతున్న డాక్టర్ గోపీనాథ్

తొట్టెలను, చెక్ డ్యాములను ఏర్పాటు చేస్తామన్నారు. అడవుల అభివృద్ధి కోసం సమీప గ్రామస్తులు అడవుల సంరక్షణ కోసం పాటుపడుతూ అటవీ శాఖ అధికారులకు సహకరించాలని కోరారు. అనంతరం ఫర్స్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ పివి రమణయ్య మాట్లాడుతూ అడవుల సంరక్షణ కోసం సమీప గ్రామాలలో 2004లో అప్పటి ప్రభుత్వ సూచన మేరకు వన సంరక్షణ సమితులను ఏర్పాటు చేశామన్నారు. ఈ కమిటీ సభ్యులు చుంచులూరు అటవీ ప్రాంతాన్ని, అడవిలోని జంతువులను పక్షులను కాపాడేందుకు వారికి పలు సూచనలు సలహాలు ఇచ్చామన్నారు. వన సంరక్షణ సమితితో పాటు జీవవైవిధ్య కమిటీని కూడా ఏర్పాటు చేయగా వన్య ప్రాణుల సంరక్షణ కోసం కృషి చేస్తున్నామని తెలిపారు. అడవులలో పలు వృక్షాలను కాపాడుతూ వాటినుండి ఉత్పత్తి అయ్యే పండ్లను తింటూ అడవులను రక్షించుకోవాలన్నారు. అటవీ శాఖ అధికారులు మండల వైద్యాధికారి డాక్టర్ గోపీనాథ్ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు నిర్వహించారు. రోగులను పరీక్షించి మందులను ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు శ్రీరామరాజు శివకుమార్, సంపత్, సాయి కృష్ణ, హెల్త్ సూపర్వైజర్ సైదా, అంకిరెడ్డి ఎఎన్ఎం, వన సంరక్షణ సమితి చైర్మన్ పుల్లయ్య, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

కౌలు రుణాలను ప్రభుత్వమే చెల్లించాలి

ప్రజాశక్తి - బిట్రగుంట

ఆత్మహత్య చేసుకున్న కౌలు రైతు కుటుంబానికి ఉన్న అప్పులను రుణ విమోచన చట్టం కింద ప్రభుత్వమే కట్టాలని కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి తుళ్లూరు గోపాల్, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రాజగోపాల్ పేర్కొన్నారు. అప్పుల బాధతో మృతి చెందిన పాత బిట్రగుంట గ్రామం, అరుంధతీయవాడకు చెందిన పరుస రమణయ్య కుటుంబ సభ్యులను శనివారం కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి తుళ్లూరు గోపాల్, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రాజగోపాల్, జిల్లా రైతు సంఘం సహాయ కార్యదర్శి గోపసాని రమేష్, వ్యకాసం ఉపాధ్యక్షుడు తాళ్లూరు మాల్యాద్రి, మండల సిఐటియు కార్యదర్శి చల్ల నరహరి, మండల కార్యదర్శి తుమ్మల వెంకయ్య, ఎస్ఎఫ్ఐ రూరల్ కమిటీ సభ్యులు మనోజ్, నానిలు వారి కుటుంబ సభ్యులను కలిసి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కౌలు రైతు చనిపోతే వారి కుటుంబానికి రూ.7లక్షల ప్రభుత్వ

నివాళులర్పిస్తున్న నాయకులు

ఆర్థికసాయం ఇవ్వాలని చట్టం ఉందన్నారు. ఆ చట్టాన్ని అమలు చేయడానికి లోసుగులు చూపించి ఆర్థిక సహాయాన్ని ఏ ఒక్క కౌలు రైతుకు అందించడం లేదన్నారు. కేరళ రాష్ట్రంలో కౌలురైతు ఆత్మహత్య చేసుకుంటే వారికి తక్షణమే ఆర్థికసాయాన్ని ఆ రాష్ట్ర ప్రభుత్వం అదే చేస్తుందని మన రాష్ట్రంలో కూడా కౌలు రైతు కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. రుణ విమోచన చట్టాలను ఇక్కడ కూడా అమలు చేయాలని పోరాటాలు చేస్తున్నారని, రమణయ్య కుటుంబాన్ని ప్రభుత్వపరంగా ఆదుకునేందుకు మండల జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలని సిపిఎం తరఫున డిమాండ్ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు, ఎంపిటిసి మాధవరెడ్డి, రైతులు, గ్రామస్తులు, తదితరులున్నారు.

ప్రతి విద్యార్థి ఉన్నత విద్యను అభ్యసించాలి

ప్రజాశక్తి-కావలి

సమాజంలో విద్యేయే ఉజ్వల భవిష్యత్తుగా భావించి ప్రతి విద్యార్థి ఉన్నత విద్యను అభ్యసించాలని ఐటిడిఎ ప్రాజెక్ట్ ఆఫీసర్ డాక్టర్ మందా రాణి పేర్కొన్నారు. శనివారం కావలి పట్టణంలో ముసునూరు ఎపి గురుకుల గిరిజన బాలికల పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులు వీడ్కోలు సభలో ముఖ్యఅతిథిగా ఐటిడిఎ పిఒ డాక్టర్ మందా రాణి పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు ఎలాంటి ఆందోళనకు గురికాకుండా పరీక్షలు రాసి మంచి మార్కులతో ఉత్తీర్ణులవ్వాలని కోరారు. మరో అతిథి జిల్లా గిరిజన సంక్షేమ అధికారి పరిమళ మాట్లాడుతూ పిల్లలు ఒక ప్రణాళిక ప్రకారంగా విద్యను అభ్యసించి మంచి మార్కులతో 10వ తరగతిలో పాసై పాఠశాలకు మంచి గుర్తింపు తేవాలన్నారు. ఎపి గురుకుల బాలికల పాఠశాలల సమన్వయకర్త డాక్టర్ దేవ సహాయం, పాఠశాల ప్రిన్సిపల్ శ్యామ్‌సుందర్, ప్రముఖ సామాజికవేత్త ముడిగండ్ల మాలకొండా రెడ్డి, ఆర్.సుబ్బారావు, జయప్రకాష్, రత్నం, ఉపాధ్యాయులు, స్కూల్ కమిటీ చైర్మన్ దేవసహాయం పాల్గొన్నారు.

సచివాలయంలో ఆకస్మిక తనిఖీలు

ప్రజాశక్తి-కావలి : కావలి రూరల్ మండలం చలంచర్ల గ్రామ సచివాలయంలో కావలి డివిజన్ అభివృద్ధి అధికారి కనకదుర్గ భవాని శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. సచివాలయ రికార్డులు పరిశీలించి, పంచాయతీ కార్యదర్శికి సచివాలయ సిబ్బందికి తగు ఆదేశాలు జారీ చేశారు. ఆయుష్మాన్ భారత్, ఇతర సంక్షేమ కార్యక్రమాలు అమలుపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సచివాలయ సిబ్బందికి ఆదేశములు జారీ చేశారు. అక్కడ ఉన్న మహిళలతో ఆధార్ నమోదుపై అవగాహన కల్పించారు. 2010 నుండి 2016 సంవత్సరం వరకు ఉన్న ఆధార్ కార్డులను ప్రతిఒక్కరూ అపరేషన్ చేసుకోవాల్సిందిగా కోరారు. అక్కడే ఉన్న చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాన్ని కూడా పరిశీలించి, తడిచెత్త పొడిచెత్తను ఏ విధంగా వేరు చేయాలి.. సేకరించిన చెత్త ద్వారా వర్మీ తయారు చేయడానికి సంబంధించి పలు సూచనలు జారీ చేశారు. కార్యక్రమంలో ఎంపిడిఒ వెంకటసుబ్బారావు, పంచాయతీ కార్యదర్శి శ్యామ్‌సుందర్, పంచాయతీ సర్పంచ్, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

పొగాకు బేళ్లు కొనుగోలు

ప్రజాశక్తి-మర్రిపాడు : మండలంలోని డిసిపల్లి పొగాకు వేలం కేంద్రానికి గుండెమడకల క్లస్టర్‌కు చెందిన రైతులు 842పొగాకు బేళ్లను తీసుకురాగా, వీటిలో 824బేళ్లను పలు కంపెనీలకు చెందిన వ్యాపారస్తులు కొనుగోలు చేశారని వేలం నిర్వహణాధికారి రాజశేఖర్ తెలిపారు. వివిధ కారణాలతో 10పొగాకు బేళ్లను తిరస్కరించారన్నారు. అధిక బరువుతో ఉన్న 08 పొగాకు బేళ్లను వేలానికి తిరస్కరించారని తెలిపారు. వీటిలో ఎన్ఎస్ 02 ఎన్‌బి 07సి ఆర్ 01ఉన్నాయని తెలిపారు.

పలుచోట్ల పోషణ పక్వాడ్

ప్రజాశక్తి-అల్లూరు

చిరుధాన్యాలతో ఆరోగ్యానికి ఎంతో ఉపయోగకరమని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ రాజేశ్వరి తెలిపారు. శనివారం మండలంలోని చింతగుంట గ్రామంలో పోషణ పక్వాడ అనే కార్యక్రమంపై బాలింతలు, గర్భిణులు, కిశోర బాలికలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిరుధాన్యాల్లో ఉన్న పీచు పదార్థాల ఉపయోగాలను పూర్తిస్థాయిలో విశదీకరించారు. శరీరానికి తీసుకున్న ఆహారం సకాలంలో అరిగిపోతే ఎలాంటి సమస్యలు ఉండవని తద్వారా ఆరోగ్యకరంగా ఉంటారని వివరించారు. ఆహారంలో మెలకువలు పాటిస్తే అనేక రుగ్మతలు దరిచేరవన్నారు. కార్యక్రమంలో మహిళా సంరక్షణ అధికారి రాధిక అంగన్వాడీ టీచర్లు సుబ్బమ్మ, సౌజన్య, విజయమ్మ, పద్మ, విజయకుమారి తదితరులున్నారు.

ప్రజాశక్తి-ఉదయగిరి : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పోషణ అభియాన్ పథకం చిన్నారుల పాలిట వరప్రసాదిని అని ఎంపిడిఒ ఐజాక్ ప్రవీణ్, స్త్రీ శిశుసంక్షేమ శాఖ ప్రాజెక్ట్ అధికారిణి పచ్చవ లావణ్య పేర్కొన్నారు. శనివారం స్థానిక షాదీ మందిర్‌లో పోషణ పక్వాడ్ పక్షోత్సవాలలో భాగంగా శనివారం ప్రాజెక్ట్ పరిధిలోని కార్యకర్తల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆశ అంగన్‌వాడీ కార్యకర్తలు సమన్వయంతో ప్రభుత్వం కల్పించిన ఓ మంచి కార్యక్రమంతో మహిళలను చిన్నారులను సంపూర్ణ ఆరోగ్యంగా ఉంచగలమన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలలో పిల్లలకు పోషక విలువలతో కూడిన ఆహారం అందించే విధి విధానాలు, గర్భిణులు, బాలింతల సంరక్షణతో పాటు నిరంతరం వారిని పర్యవేక్షణ చుస్తూ ఉండే విధంగా అంగన్‌వాడీ కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు. ఇందులో భాగంగా 23వ తేదీ నుండి ప్రారంభం కాబడిన పోషణ్ పక్వాడ్ పక్షోత్సవాలను ఏప్రిల్ 3వ తేదీ వరకు అన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో క్రమం తప్పకుండా నిర్వహించాల్సి ఉందన్నారు. అనంతరం గండిపాలెం పిహెచ్‌సి వైద్యురాలు శివకల్పన మాట్లాడుతూ కష్టమైన సమయం నుండి బయటపడ్డ తల్లి అనుక్షణం బిడ్డ లాలనతో సహ తన ఆరోగ్యంపై కూడా ఖచ్చితంగా శ్రద్ధ వహించల్సి ఉంటుందన్నారు. బిడ్డకు 6 మసాల వయసు నిండే వరకు కేవలం తల్లిపాలు తప్ప మిగతా ఏ ఆహారం అవసరం లేదన్నారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు శారద, తేజశ్వని, కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది, వెంకట సుబ్బయ్య పాల్గొన్నారు.

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండలం విశ్వనాథరావుపేట పంచాయతీ సెక్టార్ 2 రామస్వామి పాలెం బిట్ 1 సెంటర్లో పోషణ్ పక్వాడ కార్యక్రమాన్ని విశ్వనాథరావుపేట గ్రామ సర్పంచ్ గండూరి మంజుల ఆధ్వర్యంలో నిర్వహించారు. విశ్వనాథరావుపేట సెక్టార్‌లో ఉన్న గర్భిణులకు, బాలింతలకు, పిల్లలకు చిరుధాన్యాల వలన కలుగు పోషక విలువలపై వివరించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్ పి.రమాదేవి, తుపాక రాణి, ఎ.ఆదిలక్ష్మి, ఆయాలు, ఆశా కార్యకర్తలు, ఎఎన్ఎం సురేఖ, తదితరులు పాల్గొన్నారు. మండలంలోని అలిమడుగు పంచాయతీ కడనూతల గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రంలో అంగన్‌వాడీ సూపర్వైజర్ సుహాసిని ఆధ్వర్యంలో పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. కడనూతల ఎంపిపి పాఠశాల ఉపాధ్యాయురాలు డి.నిర్మల, ఇన్‌ఛార్జి సూపర్‌వైజర్ సుప్రజ, ఆశావర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి : కావలి రూరల్ మండలం ఐ.సి.డి.ఎస్. తుమ్మలపెంట సెక్టార్ పరిధిలోని నడింపల్లి గ్రామ అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం ఐ.సి.డి.ఎస్. సూపర్‌వైజర్ బి. వి. సుభాషిణి ఆధ్వర్యంలో పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సుభాషిణి మాట్లాడుతూ బాల్యవివాహాలు చేసుకుని, వారు గర్భవతులు అయితే వారికీ బలం చాలక ప్రాణాపాయస్థితి ఏర్పడుతుందని తెలిపారు. గర్భిణులు, బాలింతలు, చిరు ధాన్యాలు తీసుకుంటే ఆరోగ్యాంగా ఉంటుందని వివరించారు. కార్యక్రమంలో పాఠశాల హెడ్ మాస్టర్, రామారావు, అంగన్‌వాడీ కార్యకర్తలు శ్రీదేవి, జయలక్ష్మి, కుమారి, సుబ్బలక్ష్మి, రమణమ్మ, తదితరులు పాల్గొన్నారు.

భూ సమస్యను పరిష్కరించాలని వినతి

ప్రజాశక్తి-ఉదయగిరి

మండలంలోని కుర్రపల్లిలో భూ సమస్యను పరిష్కరించాలని తహశీల్దార్ సానా శ్రీనివాసులు రెడ్డికి రైతు సంఘ నాయకులు కాకు వెంకటయ్య ఆధ్వర్యంలో రైతులు వినతిపత్రం అందజేశారు. శనివారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్‌కు వినతి పత్రం అందజేసి వారు మాట్లాడుతూ కుర్రపల్లి రెవెన్యూ 41/2, 42/2 సర్వే నెంబర్లలో ఇరువురి మధ్య భూవివాదం ఆత్మకూరు కోర్టులో ఉందని ఈ విషయంపై కొందరు దొంగ రిజిస్ట్రేషన్ చేసుకుని తమ దష్టికి సర్వేలో చేయాలని వచ్చారని ఈ భూ వివాదాన్ని



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

గుర్తించి ప్రస్తుతం కోర్టులో నడుస్తున్న ఈ వివాదాన్ని కోర్టులో పూర్తయ్యేంతవరకు ఆపి తమకు తగు న్యాయం చేయాలని కోరారు. భూరీ సర్వేలో నోటీసు ఇవ్వడం బాధాకరమన్నారు. అధికారులు స్పందించి కోర్ట్ ఆర్డర్ వచ్చే వరకు ఆపి తమకు రావాల్సిన భూమిని అప్పగించాలని కోరారు.

గుండెపోటుతో విఆర్‌ఒ మృతి

ప్రజాశక్తి-బిట్రగుంట

బోగోలు మండలం విశ్వనాథరావుపేట పంచాయతీ బిట్-2లో గ్రామ రెవెన్యూ అధికారిగా విధులు నిర్వహిస్తున్న దాసరి శ్రీనివాసులు శనివారం ఉదయం గుండె పోటు రావడంతో నెల్లూరు హాస్పిటల్‌కు తరలిస్తుండగా మార్గం మధ్యలో మరణించారు. ఆయనకు ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. విషయం తెలుసుకున్న తహశీల్దార్ లక్ష్మీనారాయణ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ప్రభుత్వం వారి అందించే మట్టి ఖర్చుల కింద రూ.25 వేల నగదును వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. రెవెన్యూ సిబ్బంది పార్థసారథి, కిరణ్ తదితరులున్నారు.

అనాథ బాలికకు అన్నప్రాసన

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండలం ముంగమూరు భవాని ఎడ్యుకేషనల్ సొసైటీ ఆదరణ కేంద్రంలో 6 నెలల అనాథ పాపకు కావలి హార్టికల్చర్ అధికారి సుధామయి అన్నప్రాసన చేశారు. ఈ సందర్భంగా సుధామయి మాట్లాడుతూ ఆదరణ కేంద్రంలో పాపకు అన్నప్రాసన చేయడం తన పూర్వజన్మ సుకృతంగా బావిస్తున్నానని తెలిపారు. కార్యక్రమంలో సుదామయి సోదరి కుమార్తె రుషిక జన్మదినం సందర్భంగా అక్కడకి విచ్చేసిన సాఫ్ట్‌వేర్ కిరణ్మయి మాట్లాడుతూ ఆదరణ కేంద్రంలో 8వ తరగతి పాపకు చదువుకు కావాల్సిన ఖర్చు తాను భరిస్తానని తెలిపారు. ఆదరణ కేంద్రం డైరెక్టర్ కట్టిపల్లి సింహాద్రిరావు, పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలి

ప్రజాశక్తి-కొడవలూరు

త్వరితగతిన ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకోవాలని మండల ప్రత్యేక అధికారిణి ఈ సత్యవాణి సూచించారు. మండలంలోని జగనన్న లే అవుట్‌ను శనివారం ఆమె సందర్శించి లబ్ధిదారులతో మాట్లాడారు. నిర్మాణాలకు సంబంధించి బిల్లులు ఎప్పటికప్పుడు చెల్లిస్తున్నందున జాప్యం చేయడం ఏమిటని అడిగారు. ఉగాదికే పూర్తి చేయాల్సిన ఇంటి నిర్మాణాలు ఇప్పటికీ పూర్తికాకపోవడం ఏమిటని ప్రశ్నించారు. చిన్న పార్ట్ పనులు మిగిలి ఉన్న గహాలన్నిటిని వారంలో పూర్తి చేసుకోవాలని సూచించారు. తొలుత స్థానిక మండల పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో మండలంలోని ఇంజినీరింగ్ అసిస్టెంట్లతో సమీక్ష నిర్వహించారు. మూడ్రోజుల పాటు ఎలాంటి బిల్లులు పెట్టని ఇంజినీరింగ్ అసిస్టెంట్‌లపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరిం చారు. హౌసింగ్ ఏఈ సురేష్ కుమార్, వర్కింగ్ జానీ, డేటా ఎంట్రీ ఆపరేటర్ సునీత, ఉన్నారు.

బోయలను ఎస్‌టి జాబితాలో చేర్చడం దారుణం

ప్రజాశక్తి-అల్లూరు

రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న అనైక్యత చర్య వల్ల ఎస్‌టిలు తీవ్రంగా నష్టపోతున్నారని జిల్లా యానాది మహిళా అధ్యక్షురాలు బాపట్ల సత్యవతమ్మ ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం మండల కేంద్రం స్థానిక డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం వద్ద దళితులు, గిరిజనులు తీవ్రస్థాయిలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎస్‌టి జాబితాలో బోయ కులస్తుల చేర్చడం చాలా దారుణమని పేర్కొన్నారు. గతేడాది నుండి జగన్ ప్రభుత్వం అనేక కుయుక్తులు పొందుతూ మాకు తీరని అన్యాయం చేశారని ఆమె అన్నారు. కనీసం మాకు నివసించేందుకు పక్కా గృహాలు లేక అనేక జబ్బులు సోకి అర్ధాంతరంగా మృతి చెందుతున్నామని ఆవేదన వ్యక్తపరిచారు. అనంతరం దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షుడు ఎస్.మల్లి మాట్లాడుతూ రాజ్యాంగంలో హక్కులను కాలరాస్తూ

ఉంటే ఊరుకునేది లేదన్నారు. తామెప్పుడూ గిరిజనులకు అండగా ఉంటామని ఈ నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించు కోవాలని కోరారు. ఆర్థికంగా, స్థిరంగా అన్ని రంగాలలో అభివృద్ధి చెందిన బోయ కులస్తులను ఎస్‌టి జాబితాలో చేర్చడం దుర్మార్గపు చర్యగా కొనియాడారు. బిక్కుబిక్కు మంటూ భయంతో ఊరి చివరన బతుకుతూ చెట్ల మధ్య, పుట్ల మధ్య జీవిస్తూ అసువులు బాస్తున్నారని ఆవేదన వ్యక్తపరిచారు. అది మానవుల్లాగా బతుకుతున్న నేపథ్యంలో పిడుగు లాంటి వార్త కలచి వేసిందన్నారు. సోమవారం స్పందన కార్యక్రమంలో మహోద్యమాన్ని సృష్టిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో దళితులు, గిరిజనులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ సామాజిక తనిఖీ ప్రారంభం

ప్రజాశక్తి-సీతారామపురం

2021-22 ఆర్థిక సంవత్సరంలో మండలంలోని 14 పంచాయతీల్లో సుమారు రూ.9 కోట్లకు జరిగిన ఉపాధి పనులకు సంబంధించి సామాజిక తనిఖీ గ్రామాల్లో శనివారం ప్రారంభమైంది. ముందుగా స్థానిక కార్యాలయంలో సామజిక బృందం ఉపాధి సిబ్బందితో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఆర్‌పిఎస్ అచ్యుత్‌రావు మాట్లాడుతూ 14 పంచాయతీల్లో 4 కోట్ల 80 లక్షలు లేబర్, 4 కోట్ల 20 లక్షలు మెటీరియల్ పనులు జరిగాయన్నారు. పనులుకు సంభందించి డిఆర్‌పిలు గ్రామాల్లో పారదర్శకంగా పనులు తనికీలు నిర్వహించి త్వరితగతిన నివేదిక అందించాలన్నారు. కార్యక్రమంలో ఎపిఒ సుభాషిణి, ఇసి సువార్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలతో ఆర్థికాభివృద్ధి

ప్రజాశక్తి-నెల్లూరు : ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా మహిళలు ఆర్థికంగా బలోపేతమవుతున్నారని ఎంఎల్‌సి పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం నెల్లూరులో వైఎస్ఆర్ ఆసరా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. ముఖ్యమంత్రి ఆసరా కార్యక్రమం ద్వారా పొదుపు మహిళలకు వడ్డీమాఫీ చేయడం సంతోషకరమన్నారు.

అకాల వర్షంతో అపార నష్టం

ప్రజాశక్తి-నెల్లూరు

ఇటీవల జిల్లాలో కురిసిన అకాల వర్షం వల్ల రైతులకు అపార నష్టం చేకూరింది. కౌలు రైతులకు ఈ సీజన్ ఆరంభంలోనే మాండూస్ తుఫాను దెబ్బతీసింది. రైతులు పట్టువిడవకుండా అప్పుచేసి మళ్లీ తమ పంట పోలాల్లో తిరిగి నారుమడులు ప్రారంభించారు. మూడు నెలల పాటు కష్టపడి పంట సాగుబడి చేసి తీరా పంట బాగా పండి చేతికి అందివస్తుందన్న సంతోషంతో ఉన్న రైతుకు ఆ ఆనందం ఎంతో సేపు నిలువలేదు. కారణం బంగాళా ఖాతంలో అల్పపీడనం ఏర్పడం వల్ల ఎన్నడూ లేని విధంగా ఈ ఏడాది మార్చి నెలలో మూడు రోజుల పాటు ఒక మోస్తరి నుంచి భారీగా వర్షం కురిసింది. అకాల వర్షాల కారణంగా కొన్ని చోట్ల వరిపంట కోత కోసి అనంతరం ధాన్యాన్ని రోడ్లపై ఆరబెట్టుకున్న ధాన్యం పూర్తిగా తడిచిపోయింది. మరి కొన్ని చోట్ల కోతకు సిద్ధంగా ఉన్న పంట వానలకు తడవటం వల్ల ధాన్యం రంగు మారింది. ఇక మామిడి, మిర్చి, పత్తి పంట సాగుబడి చేస్తున్న రైతుల పరిస్థితి చెప్పనవసరం లేదు. వాతావరణంలో అకస్మాత్తుగా మార్పులు చోటు చేసుకున్న కారణంగా, వీచిన గాలులు వల్ల కొన్ని ప్రాంతాల్లో మామిడి చెట్లకు ఉన్న పూత రాలిపోయింది. మరికొన్ని చోట్ల మామిడి పిందెలు, కాయలు నేలరాలాయి. ఇక కోతకు సిద్ధంగా ఉన్న మిర్చి పంట వర్షపు నీటిలో నాని పూర్తిగా ధ్వంసమైంది. ఇక పత్తిపంట చెప్పనవసరం లేదు. మూడు నెలల పాటు నిద్రాహారం మాని, చెమటోడ్చి పండించిన పంట అకాల వర్షం కారణంగా తమకు కన్నీరు మిగిల్చిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికార పార్టీలో తాను కొనసాగలేనని, తనకు అవమానం జరిగిందంటూ పార్టీకి దూరంగా ఉన్న రూరల్ ఎంఎల్‌ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి సోదరుడు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి ఎట్టికేలకు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. నగరం నుంచి 403 కార్లతో భారీ ర్యాలీగా మంగళగిరి చేరుకొని మాజీ ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు సమక్షంలో టిడిపి కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వాన్ని స్వీకరించారు. కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి తన తోపాటు మరి కొంత మంది వైసిపికి చెందిన నాయకులను వెంట తీసుకెళ్లి దగ్గరుండి మరీ టిడిపి కండువా కప్పించారు. ఇదిలా ఉండగా ఇటీవల జరిగిన శాసన మండలి ఎన్నికల్లో పట్టభద్రుల మూడు స్థానాలను టిడిపి అభ్యర్థులు కైవసం చేసుకోవడం.. అమరావతి అసెంబ్లీలో నిర్వహించిన ఎంఎల్‌సి ఎన్నికల్లో టిడిపి మహిళా అభ్యర్థి అనూరాధ అనూహ్యంగా విజయం సాధించింది. ఎంఎల్‌సి ఎన్నికల్లో టిడిపి అభ్యర్థులు గెలుపొందడంతో వైసిపికి కంచుకోటగా పేర్కొన్న జిల్లాలోనే కాకుండా రాష్ట్రంలో సైతం అధికార పార్టీకి ఎదురు గాలులు వీస్తుండటంతో వైసిపి నాయకులకు కంటిమీద కునుకు లేకుండా పోయింది. ఊహించని విధంగా ఎంఎల్‌సి ఎన్నికల ఫలితాలు రావడంతో రాష్ట్ర ప్రభుత్వం సమీక్షలు నిర్వహించి నెల్లూరు రూరల్ ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, వెంకటగిరి ఎంఎల్ఎ ఆనం రామనారాయణరెడ్డి, ఉదయగిరి ఎంఎల్ఎ మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి, తాడికొండ ఎంఎల్ఎ ఉండవల్లి శ్రీదేవి అను నలుగురు ఎంఎల్ఎలను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించింది. వైసిపి నుంచి తనను సస్పెండ్ చేయడం కాదు.. రానున్న ఎన్నికల్లో ప్రజలే వైసిపి రాష్ట్రం నుంచి సస్పెండ్ చేస్తాయంటూ రూరల్ ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి బహిరంగ విమర్శలు చేశారు. ఉదయగిరి శాసనసభ్యులు మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ తమ కుటుంబ సభ్యులందరూ వైఎస్ రాజశేఖర్‌రెడ్డికి విధేయులుగా వ్యవహరించామని, వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చనిపోయిన అనంతరంతమ కుటుంబ సభ్యులు ఎంఎల్ఎ పదవులకు రాజీనామా చేసి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి వెంట ఓదార్పు యాత్రలు నడిచామన్నారు. అయితే పార్టీలోని కొంతమంది పెద్దనాయకుల మాటలు విని ఎంఎల్ఎలపై రాష్ట్ర ముఖ్యమంత్రి నిరంకుశంగా వ్యవరిస్తున్నారని, ఆ క్రమంలోనే తనను పార్టీ నుంచి సస్పెండ్ చేశారనన్నారు. ఏది ఏమైతే ఏమి తన నెత్తిమీద ఉన్న బరువును దించివేశారని, ప్రస్తుతం తనకు ఎంతో హాయిగా ఉందంటూ పత్రికా ప్రకటనలు విడుదల చేశారు. రాష్ట్రంలో ప్రజలందరూ వైసిపిపై పూర్తిగా వ్యతిరేకంగా ఉన్నారని, టిడిపికి ఆదరణ పెరుగుతుందని, తిరిగి రాష్ట్రంలో టిడిపి అధికారంలోకి రావడం తథ్యమని ఆ పార్టీ నాయకులు ధీమా వ్యక్తం చేస్తూన్నారు. ఏది ఏమైతేనేం.. ఫ్యాను స్పీడ్‌కు బ్రెక్ పడినట్లుగా రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. జిల్లాలో పలుచోట్ల రాజకీయ నాయకులు, ప్రజలు ఉగాది పర్వదినాన్ని ఘనంగా జరుపుకున్నారు.

వీక్షణం

వేలం నోటీసు

ఇందుమూలముగా తెలియచేయటం ఏమనగా **తుంగా ఉపేంద్ర రెడ్డి,** తండ్రి **ఆదిశేష రెడ్డి** కి సంబంధించిన ఈ క్రింది షెడ్యూల్ వ్యవసాయ భూమి **ఎకరాలు 06.81 సెంట్లు** సీనియర్ సివిల్ జడ్జి, కోవూరు వారు **I.A.No.198/2020 I.P.No.12/2020** లో ఇచ్చిన ఉత్తర్వులు ప్రకారం అఫిషియల్ రిసీవర్ వారు **తేదీ 15.02.2021** న స్వాధీనం చేసుకొన్నారు. సదరు భూమి **ఎకరాలు 06.81 సెంట్లు**ని **తేదీ 29.04.2023** న **ఉదయం 10.30 నిమిషములకు** అఫిషియల్ రిసీవర్ వారి కార్యాలయము నందు సదరు భూమిని ఒక సంవత్సరము లీజుకు అనగా **తేదీ 30.04.2024** వరకు లీజు హక్కులను వేలం **తేదీ 02.05.2023** వేయుదురు. ఆసక్తి ఉన్న వారు వేలం పాటలో పాల్గొన వచ్చును. వేలం పాటలో ఎక్కువ మొత్తం పాడుకొన్న పాటదారు పూర్తి పైకం ఆరోజే చెల్లించవలెను. మిగతా విషయములు అఫిషియల్ రిసీవర్ వారి కార్యాలయము, నెల్లూరు వారిని సంప్రదించవలెను.

షెడ్యూల్

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా రిజిస్ట్రేషన్, కోవూరు సబ్ రిజిస్ట్రేషన్, కొడవలూరు మండలం, గండవరం రెవెన్యూ గ్రామం విస్తీర్ణం య.2.81 సెంట్లు సర్వే నెం.803-1, య.1.00 సెంట్లు సర్వే నెం.802, మరియు య.3.00 సెంట్లు,సర్వే నెంబర్ 801-1, మొత్తం విస్తీర్ణం 06.81 సెంట్లు ఈ క్రింది హద్దులలో **తూర్పు:** పైడేరు కాలువ, **దక్షిణం:** తుంగ రాజశేఖర్ రెడ్డి భూమి, **పడమర :** పారుదల కాలువ, **ఉత్తరం :** కొండూరు ఉషాలక్ష్మి భూమి.

అఫిషియల్ రిసీవర్, నెల్లూరు.

వేలం నోటీసు

ఇందుమూలముగా తెలియచేయటం ఏమనగా **తుంగా రాజశేఖర్ రెడ్డి,** తండ్రి **ఆదిశేష రెడ్డి** కి సంబంధించిన ఈ క్రింది షెడ్యూల్ వ్యవసాయ భూమి **ఎకరాలు 15.00 సెంట్లు** సీనియర్ సివిల్ జడ్జి, కోవూరు వారు **I.A.No.12/2020 I.P.No.13/2020** లో ఇచ్చిన ఉత్తర్వులు ప్రకారం అఫిషియల్ రిసీవర్ వారు **తేదీ 15.02.2021** న స్వాధీనం చేసుకొన్నారు. సదరు భూమి **ఎకరాలు 15.00 సెంట్లు**ని **తేదీ 29.04.2023** న **ఉదయం 10.30 నిమిషములకు** అఫిషియల్ రిసీవర్ వారి కార్యాలయము నందు సదరు భూమిని ఒక సంవత్సరము లీజుకు అనగా **తేదీ 30.04.2024** వరకు లీజు హక్కులను వేలం **తేదీ 02.05.2023** వేయుదురు. ఆసక్తి ఉన్న వారు వేలం పాటలో పాల్గొన వచ్చును. వేలం పాటలో ఎక్కువ మొత్తం పాడుకొన్న పాటదారు పూర్తి పైకం ఆరోజే చెల్లించవలెను. మిగతా విషయములు అఫిషియల్ రిసీవర్ వారి కార్యాలయము, నెల్లూరు వారిని సంప్రదించవలెను.

షెడ్యూల్

ITEM No.1 : Sri Potti Sreeramulu Nellore District Registration, Buchireddipalem Sub- Registration, Dagadarthi Mandalam, Pedaputted Revenue Gramam, Extent Ac.1.40 cents Survey No.147/B, Ac.1.18 cents, Survey No.147/A, Ac.1.02 cents Survey No. 146/B and Ac.2.02 cents, Survey No.146/A, Total Ac.5.62 cents.

తూర్పు: పారుదల కాలువ కొంత వరకు, పెనుమల్లి అశోక్ రెడ్డి భూమి కొంత వరకు, **దక్షిణం:** బెజవాడ కొండారెడ్డి భూమి, **పడమర:** పెనుమల్లి వినయ్ కుమార్ రెడ్డి భూమి, **ఉత్తరం:** పారుదల కాలువ.

ITEM No.2: శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా రిజిస్ట్రేషన్, కోవూరు సబ్ రిజిస్ట్రేషన్, కొడవలూరు మండలం, గండవరం రెవెన్యూ గ్రామం విస్తీర్ణం య.1.11 సెంట్లు సర్వే నెం.803-1, య.2.17 సెంట్లు సర్వే నెం.802, Ac.0.82 cents Survey No.801-1 మరియు య.5.28 సెంట్లు సర్వే నెంబర్ 801-1, మొత్తం విస్తీర్ణం 9.38 సెంట్లు ఈ క్రింది హద్దులలో **తూర్పు:** పైడేరు కాలువ, **దక్షిణం:** డ్రైనేజీ కాలువ, **పడమర :** పిట్టు ధర్మారెడ్డి భూమి, **ఉత్తరం :** తుంగ ఉపేంద్ర రెడ్డి భూమి

అఫిషియల్ రిసీవర్
నెల్లూరు.